# ఉద్యోగులు తమ విధులు చిత్తశుద్ధితో పనిచేయాలి



**విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యాబోధన చేయాలి: మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొడిపల్లి సమీకృత వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**కొడిపల్లి ఏప్రిల్ 17 సిరి న్యూస్**

ఉద్యోగులు తమ విధులను చిత్తశుద్ధితో పనిచేయాలని విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యాబోధన చేయాలని, సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలని క్రమ శిక్షణతో కూడిన విద్యాబోధన, పరిశుభ్రతతో కూడిన నూతన మెనూ పగడ్బందీగా అమలు కావాలని దీనికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.బుధ వారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కొడిపల్లిలోని సమీకృత బాలికల వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఉన్న 105 ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో శుభ్రతలో రాజీ పడకుండా నాణ్యతతో కూడిన నూతన మెనూ పగడ్బందీగా అమలవుతుందని, కొడిపల్లి బాలికల వసతి గృహంలో మొన్న జరిగిన సంఘటన పై స్పందించడం జరిగిందన్నారు. అస్వస్థతకు గురైన బాలికలను వసతి గృహంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చికిత్స లు అందించడం జరిగిందని వివరించారు. , ఎవరికి ఎటువంటి అపాయం లేదని వివరించారు.ఈ సంఘటనపై కలెక్టర్ స్వయంగా వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది ప్రస్తుత సౌకర్యాలు పట్ల విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ స్వయం గా మొబైల్ నెంబర్ విద్యార్థినిలకు అందించి ఎటువంటి సమస్య ఉన్న తనకు కాల్ చేయాలని చెప్పడం జరిగింది. జిల్లాలో ఇకముందు సంక్షేమ పాఠశాలలు వసతిగృహాల్లో ఇలాంటి సంఘటనలో పునరావృతంకాకుండా చర్యలు తీసుకునేటట్లు వార్డెన్లకు ఆదేశించడం జరిగింద న్నారు విద్యార్థినిలు అస్వస్థత సంఘటనపై దర్యాప్తు ముమ్మరం చేయడం జరిగిందని నివేదికల ఆధారంగా బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజాసేవ కర్తవ్యం గా ఉద్యోగులు తమ విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచేసి , పిల్లలకు ఉన్నత విలువలతో కూడిన విద్యా బోధన, అందించాలని అధికారులు ఆదేశించారు.కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్,వార్డెన్, ఉపాధ్యాయులు, పి హెచ్ సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దళిత రత్న అవార్డు అందుకున్న పెంటయ్య

**కొల్చారం ఏప్రిల్ 16 సిరి న్యూస్**



మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన దళితరత్నఅవార్డుకు దళిత జర్నలిస్టు ఆకులపెంటయ్య ఎంపికయ్యారు. మహనీయుల జయంతుల ఉత్సవాల సందర్భంగా అవార్డుల ఎంపిక జరిగింది. జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా బుధవారం హైదరాబాదులో దళిత రత్న అవార్డును పెంటయ్య అందుకున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**చిలిపిచెడ్, ఏప్రిల్ 16 (సిరి న్యూస్)**



చిలిపిచెడ్ మండలంలోని సోమ్లా తాండా,సోమక్కపేట,రాందాస్ గూడ,శీలాంపల్లి,ఫైజాబాద్,బండ పోతుగల్, అజ్జమర్రి, గంగారం,దజ్గంపేట గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల పంటలు కోతకొచ్చిన సందర్భంగా కొనుగోలు కేంద్రాలను వారికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు, ఈ సెంటర్ ల ద్వారా మద్దతు ధర రైతులకు నేరుగా అందే అవకాశం ఉంది కాబట్టి రైతులు తమ ధాన్యాన్ని సెంటర్ కొనుగోలు చేసి మద్దతు ధర అందిస్తుంది ప్రభుత్వం ఏ గ్రేడ్ వడ్ల కి ధర రూ 2,320 రూపాయలు, సన్న వడ్ల కు రూ 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు,అకాల వర్షం ఈదురు గాలుల వలన పంటకు అనేక రకాల వైరస్ బారినపడి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోయినటువంటి సందర్భంలో ప్రభుత్వం సేకరించినటువంటి ధాన్యాన్ని త్వరగా మిల్లులకు చేరవేయాలని ఆమె అన్నారు,గతంలో సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ రానందున అలాగే పాత బకాయిలతో పాటుగా కొత్తవాటిని కూడా రైతుల ఖాతాల్లో జమచేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ ధర్మారెడ్డి ,వైస్ ఛైర్మెన్ రాంచెంద్రారెడ్డి, తహసిల్దార్ సింధూజ ,వ్యవసాయ క్షేత్ర అధికారి రాజశేఖర్ మాజీ సర్పంచ్లు బిక్షపతి,లక్ష్మణ్,యాదగిరి,ముకుంధ్ రెడ్డి, దుర్గా రెడ్డి,నాయకులు మధుసూదన్ రెడ్డి, ఎంసీ విఠల్,షఫీ,అశోక్ రెడ్డి సంగగౌడ్ శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం శ్యాం,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**చేగుంట ఏప్రిల్ 16 సిరి న్యూస్**



ఎంపిడిఓ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీకాంత్ ఏ ఓ, ఏఈఓ, ఎం పి ఓ,ఏపీఎం, సిఏ, రైస్ మిల్లర్స్, పీపీసీ ఇంచార్జ్, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ మండలం లో గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నియమ, నిబంధనలకు, అనుగుణంగా వరి ధ్యానం,సేకరణ జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించడం జరిగింది. రైస్ మిల్లర్లకు కనీసం రోజుకు 6 నుండి 8 లారీలు అన్లోడ్ చేసుకోవాలని రైస్ మిల్లర్లకు కోరారు. రైతులు ధాన్యం శుద్ధి చేసి కొనుగోలు కేంద్రాలకు తేవాలని, తద్వారా రైతు కు ఎక్కువ లాభం లభిస్తుందని అన్నారు. ఈ సమావేశం లో ఎంపిడిఓ చిన్నారెడ్డి, అగ్రికల్చర్ అధికారి హరిప్రసాద్, ఎంపీవో, గిర్దవర్, ఏపీఎం, రైస్ మిల్లు యజమాని లక్ష్మణ్, పాల్గొన్నారు.ద

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**శివంపేట ఏప్రిల్ 16(సిరి న్యూస్ )**

శివంపేట మండల కేంద్రంలోని చెంది గ్రామంలో చండికామాత దేవాలయ పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని స్థానికుల సమాచారం మేరకు ఎస్సై మధుకర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు శివన్న గారి శివుడు, వల్లూరి శ్రీశైలం, సంధి గారి నర్సింలు అరెస్టు చేశారు. కేసు నమోదు చేసారు. ఈ ముగ్గురు కూడా చంది గ్రామానికి చెందిన వారే.వారి వద్ద నుండి 1620 రూపాయలు, ఒక సెల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చేగుంట, ఏప్రిల్ 16 సిరి న్యూస్**



చేగుంట మండలం చందాయిపేట్ గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకెపి సిబ్బంది మాట్లాడుతూ ధాన్య కొనుగోలు కేంద్రాన్ని గ్రామంలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని,ధాన్యాన్ని శుభ్రంగా తాలు లేకుండా చేసి 17% తేమ ఉండేటట్లుగా చేసుకొని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని రైతులను కోరారు, ప్రభుత్వం ప్రకటించిన 500,రూపాయలు బోనస్ ప్రతి రైతు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపి అవుబోతు స్వామి యాదవ్, ఎర్ర కవిత,ఐకేపీ కమిటీ మెంబెర్స్ బుడ్డ సంతోష, వీరమణి,బాస రాజు,దప్పు కుమార్,బజారు స్వామి గౌడ్, ఆనంద్దాస్ ఆంజనేయులు, దండు యాదగిరి, అయిండ్ల రమేష్, ఎర్రగొల్ల మధు , జూగంటి శోభన్, బాలమల్లు, అవుబోతు రవి, ఎర్రగుళ్ల ఆంజనేయులునిరుడి ప్రవీణ్, నవీన్, రాంచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**మెదక్ టౌన్ ఏప్రిల్ 16 (సిరి న్యూస్)**

మెదక్ పట్టణంలోని ఔరంగాబాద్ మొదటి వార్డులో గత మూడు రోజులుగా శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం మల్లికార్జున స్వామి కళ్యాణ ఉత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు లక్ష్మీ ముత్యం గౌడ్, రాగి అశోక్, దాయర లింగం, లక్ష్మీనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున స్వామి పాల్గొన్నారు.